ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244
THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL
★ ఉదయం Regd. A-309.

ఆంధ్రభూమి

ఎడిటర్ గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

క్యాజూయల్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥కి	4-00
100 అం॥ 12 నెలలు		3-00
కాలపేనీలు పెండరు కొరు		
నోటీసులు		6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు		4-00

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-50
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-20

సంపుటి: 3 సంచిక 208 * సికిందరాబాద్ 3-5-1963 శుక్రవారం * 6 పేజీలు 7 నయా పైసలు

110602

నెహ్రూతో శాస్త్రి, మౌంట్ బాటెన్ చర్చలు

సైనికసహాయానికి కాశ్మీర్ సమస్యతో నిమిత్తంలేదని హామీ

న్యూఢిల్లీ, మే 2

బ్రిటన్ ప్రధాన సేనాని లార్డ్ మౌంట్ బాటెను బ్రిటన్ కామన్వెల్త్ వ్యవహారాలమంత్రి డంకన్ శాండిస్ నేతృత్వంలో వచ్చి ప్రధాని నెహ్రూను కలుసుకుని కాశ్మీర్ సమస్య భారత రక్షణ బలాలను పటిష్ఠం చేయడం, తదితర సమస్యలపై 90 నిమిషాలసేపు చర్చలు జరిపారు.

భారత ప్రతినిధి వర్గ నాయకుడుగా కాశ్మీర్ దర్బారులో పాల్గొంటున్న సర్దార్ స్వరణ్ సింగ్ కూడా ఈసమావేశానికి హాజరైనారు.

సమావేశానంతరం పత్రికావిలేకరులు శ్రీ డంకన్ శాండిస్‌ను కలుసుకోగా ఆయన వారి ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి విముఖత వెలిబుచ్చారు.

ప్రధాని నెహ్రూ మీటుకు పత్రికా విలేకరులు అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

ఇండియాకు పశ్చిమ రాజ్యాలు చేస్తున్న సైనిక సహాయానికి కాశ్మీర్ సమస్యకు లంకె ఉన్నదా అని ఒక పత్రికా విలేకరి ప్రధానిని ప్రశ్నించారు

ఈ ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ ఇలా అన్నారు:

"పశ్చిమ రాజ్యాలు చేస్తున్న సైనిక సహాయానికి కాశ్మీర్ సమస్య కూ సంబంధం ఏమీలేదని మాకు హామీ ఇచ్చారు లార్డ్ మౌంట్ బాటాకు రక్షణ వ్యవహారాలతోకూడా సంబంధం ఉన్నది కాబట్టి మేము రక్షణ సమస్యలను కూడా చర్చించాము రేపు ఎల్లుండి కూడా ఈ చర్చలు కొనసాగుతాయి.

ఇండియా-పాకిస్తాన్ మంత్రులమధ్య కాశ్మీర్ సమస్యా పరిష్కారం నిమిత్తం జరిగిన అయిదు సమావేశాలలో కూడా స్వల్పమాత్రం అభివృద్ధి సాధించలేడ సందుకు బ్రిటనుకు పూర్తిగా విరాళ కలిగిందని శ్రీ డంకన్ శాండిస్ అన్నట్టు తెలుస్తున్నది

ఇండియా-పాకిస్తాను ఉభయ దేశాలు ఇచ్చిపుచ్చుకొనే విధానాన్ని అవలంబించి కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకోవాలని అందువల్ల ఉభయ దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడగలవని ఇండియాకు పశ్చిమ రాజ్యాలు సైనిక సహాయం చేస్తున్నందుకు పాకిస్తానుకు కల అభ్యంతరం చాలావరకు తొలగిపోగలదని శ్రీ శాండిస్ అన్నారు

కరాచీలో కామన్ వెల్త్ ప్రైమ్ మినిస్టర్ అయూబ్ ఖానుతో జరిపిన చర్చలను గురించి కూడా శ్రీ శాండిస్ ప్రధాని నెహ్రూకు సంక్షిప్తంగా తెలియజేశారు

"ఇండియా శాంతియుత పరిష్కారాన్ని కోరుతున్నది"

మతాతీతమైన లౌకిక రాజ్యవిధానం ఆధారంగా కాశ్మీర్ సమస్య శాంతియుత పరిష్కారాన్ని ఇండియా వాంఛిస్తుందని ప్రధాని శ్రీ శాండిస్‌కు లార్డు మౌంట్ బాటలుకు స్పష్టంగా చెప్పారు.

కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమైనప్పటికీ యుద్ధవిరమణ శ్రేణిలో కొద్దిపాటి సర్దుబాట్లతో పరిష్కారం చేసుకోవడానికి ఇండియా సిద్ధంగా ఉందని ప్రధాని పారిరువురిముందు స్పష్టపరిచారు.

ఇండియా హ్యాయబద్ధంగా వ్యవహరిస్తున్నదని పాకిస్తానే రోజుకొక సమస్య లేవదీస్తున్నదని పరిష్కారమైన సమస్యలను కూడా తిరగదోడుతున్నదనీ ప్రధాని చెప్పారు.

అయిదుసార్లు జరిగిన ఇండియా-పాకిస్తాను కాశ్మీర్ చర్చల్లో ఏం జరిగిందో శ్రీ స్వరణ్ సింగ్ వివరించారు.

నేడే ప్రధానితో రస్క్ చర్చలు

నెహ్రూతో సమాలోచనల అనంతరం లార్డు మౌంట్ బాటను, శ్రీ డంకను శాండిస్ అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్‌తో బ్రిటిష్ హైకమీషనర్ కార్యాలయంలో కలుసుకొని మాట్లాడారు.

శ్రీ డీన్ రస్క్ రేపే ప్రధాని నెహ్రూను కలుసుకోనున్నారు.

గత నెల 30 వ తేదీన లార్డ్ మౌంట్ బాటెన్ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసుకొన్నప్పటి దృశ్యం

ఎవరెస్ట్ శిఖరారోహణలో అమెరికన్ బృందం విజయం

కాట్మాండూ, మే 2.

ప్రపంచ మంతటిలోకి అత్యున్నతమైన ఎవరెస్ట్ శిఖరారోహణలో అమెరికన్ శిఖరారోహక బృందం విజయం సాధించిందని, ఈ బృందానికి చెందిన అధికారి జేమ్సుఆల్ మన్ నేటి రాత్రి ప్రకటించారు

ముందు నిర్ణయించినవిధంగా నిన్న మే 1వ తేదీన అమెరికన్ బృందం శిఖరారోహణలో విజయం సాధించగలిగిందని ఆయన తెలిపారు.

2028 అడుగుల ఎత్తుగల ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన బృందంలో ఈ బృందం మూడవది

నిన్న మధ్యాహ్నం 2 గంటలకు ఇద్దరు అమెరికన్లు ఎవరెస్ట్ శిఖరాన్ని చేరుకొన్నట్టు జేమ్స్ ఆల్ మన్ తెలిపారు.

వైట్ హౌస్ హర్షం

వాషింగ్టన్, మే 2 (రాయిటర్)

అమెరికా పర్వతారోహక బృందం ఎవరెస్ట్ శిఖరానికి చేరుకొన్నదన్న వార్త తెలియగానే వైట్ హౌస్‌లో హర్షాతిశయం వ్యక్తపరిచింది

అధికారులు అత్యతలోదీ ప్రెసిడెంట్ కెన్నెడికి వార్త వందచేశారు

త్రిపుర సరిహద్దులో పాక్ సేనల కేంద్రీకరణ

అగర్తలా, మే 2 (యు ఎన్ ఐ)

పాకిస్తాన దళాల పరిమిత్త దురాక్రమణ చర్యలగురించి ఇక్కడకు ఒక వర్తమానం అందింది.

భారత భూభాగం కలుపుకునే ఉద్దేశంతో వీరు త్రిపురా సరిహద్దుల్లోని రాతి ప్రాంతాలలోమకందాలు తవ్వుతున్నట్టు చిటగాంగ్ కొండదారుల మంది ఫెనీనదీ తీరానికి రోడ్లు నిర్మిస్తున్నట్టు ఈ సమాచారంవల్ల తెలుస్తుంది ఆ ప్రదేశాలలోకి చాలామంది పాకిస్తానీయులు కూడా వచ్చి పడుతున్నారు

ఫెనీనదీ తీరంలోని భారత భూభాగాన్ని పాకిస్తానీయులు గత సంవత్సరం బలవంతంగా ఆక్రమించుకున్నారు కూడా ఫెనీనదీ సమస్యపై మంత్రుల స్థాయిలో చర్చలు జరగాలని భారత ప్రభుత్వం చేసిన సూచనలకు సమాధానం ఏమీరాలేదని కూడా అధికార వర్గాలవల్ల ఈ లోగా తెలిసింది

భారతదేశంతో ఈ సమస్య చర్చించేటట్లు పాకిస్తాను సుముఖంగా లేదని అభిజ్ఞుల వర్గాలవారు భయపడుతున్నారు త్రిపురా సరిహద్దులపై పాకిస్తాను తిరిగి ఉద్రిక్తత కలిగించే తన పాత ధోరణినే నిశ్చయంగా అవలంబిస్తున్నదని కూడా వారు పేర్కొంటున్నారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నూతన కార్యవర్గం

వచ్చే సోమవారం సభ్యుల ఎన్నిక

న్యూఢిల్లీ మే 2 పి టి ఐ

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక వచ్చే సోమవారంనాడు జరుగుతుంది

ఇద్దరు డిప్యూటీ లీడర్లు ఇద్దరు కార్యదర్శులు ఒకకోశాధికారి, 24 మంది కార్యవర్గ సభ్యుల ఎన్నిక కోసం 118 మంది సభ్యులు వామివేషన్లు దాఖలు చేశారు. స్క్రూటినీ పూర్తి అయిన తరువాత ఎన్నిక

(మిగతా 6వ పేజీలో)

ఇండియా అంటే "లండన్!"

న్యూఢిల్లీ, మే 2 (పి టి ఐ)

రెండు శతాబ్దాల క్రితం అక్బర్ ప్రజలు ఇండియా అంటే లండన్ గా భావిస్తుండేవారట

"వింతమనుషులు జంతువులు" ఉండే దేశంగా అప్పట్లో వారి పుస్తకాలలో అభివర్ణితమై ఉండేదట

ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్ లో "భారత జాతీయ సేకరణలు మధ్యసాంస్కృతిక సంబంధాలు" అనే విషయంపై ప్రసంగిస్తూ జాన్ శాస్త్రవేత్త డాక్టర్ యస్ గ్రాపా పై విధంగా అన్నారు

ఈలాంటి అవకతవకలు ప్రాచీనకాలపు భూగోళశాస్త్ర గ్రంథాలలో ఉండేవనీ భారత దేశాన్ని సందర్శించిన క్రిస్టియను మిషనరీలు ప్రొఫెసర్లు యాత్రికులు కర్మేపీ ఈ దురభిప్రాయాలను తొలగించారని ఆయన అన్నారు పత్రికా విలేకరులు తదితరులుకూడా యీవిషయంలో చాలా తోడ్పడ్డారని ఆయన వివరించారు

ఆఫ్రోఏషియనుజర్నలిస్టుల సంఘం వార్తా సంస్థ ఏర్పాటు

జకార్తా మహాసభ నిర్ణయం

జకార్తా, మే 2 (రాయిటర్)

ఆఫ్రోఏషియను జర్నలిస్టుల ఆఫ్రోఏషియా వార్తా సంస్థలను జకార్తాలో కేంద్ర కార్యాలయంలో వెలకొల్పాలని ఆసియా ఆఫ్రికాదేశాల జర్నలిస్టుల మహాసభ నేడిక్కడ నిర్ణయించింది

ప్రాదేశిక సమగ్రతకు పరిరక్షణ

రాజ్యాంగం 16వ సవరణ బిల్లుకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, మే 2 (పి టి ఐ)

భారత సార్వభౌమత్వం సమైక్యతల దృష్ట్యా ప్రజల ప్రాథమిక హక్కులను నియమబద్ధం చేయటానికి భారత ప్రభుత్వానికి అధికారాలిస్తూ రాజ్యాంగం పదహారవ సవరణబిల్లును జాయింట్ సెలెక్టు కమిటీ నివేదికలు పురస్కరించుకుని లోకసభ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఇండియన్ యూనియను నుండి విడిపోవాలనే వాదాన్ని ఎన్నికలలోని వాదంగా రాజకీయ పక్షాలు ఉపయోగించకోటానికి అస్కారం దీనివల్ల పూర్తిగా తొలిగింది

రాష్ట్రపతి శాసనసభకు, పార్లమెంటుకు పోటీ చేస్తున్న అభ్యర్థులు భారత సార్వభౌమత్వం సమైక్యతల పరిరక్షణకు ప్రమాణం చేయాలని కూడా ఈ బిల్లు విధిస్తున్నది.

ఓటింగ్ లో పాల్గొన్న 500 మంది సభ్యులలో ఒక్కరూ ప్రతికూలంగా ఓటు చెయ్యలేదు పలికుల హర్షధ్వానాల మధ్య స్పీకరు బిల్లు మ ఏకగ్రీవంగా ఆమోదించినట్టు ప్రకటించారు.

బిల్లు పరిశీలన ఓటింగ్ లో పాల్గొన్న డి. ఎం. కే సభ్యులు సభలో నుండి లేచిపోయి. బిల్లు ఓటింగ్ లో పాల్గొనలేదు.

ఒక్క డి ఎం. కె సభ్యులు తప్ప

(మిగతా 6వ పేజీలో)

ఢిల్లీకి డీన్ రస్క్ ఆగమనం

న్యూఢిల్లీ మే 2 (పి.టి ఐ)

భారతప్రభుత్వ వాయకులతో జాతీయ సమస్యపై చర్చించమన్న ఏ సమస్యపై చర్చ జాతీయ వ్యాఖ్యానించబోనని అలాంటివాటిపై బహిరంగంగా మాట్లాడడం ఎంత తగ్గితే అంత మంచిదని అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ నేడిక్కడ అన్నారు

తిరిగి ఢిల్లీకి రాగలిగినందుకు ఆయన తన హర్షాన్ని వ్యక్తం చేశారు

"వరసగా వ్యక్తిగత పెక్కు సమస్యలున్నాయి. వాటిపై వ్యక్తిగత కొన్ని అభిప్రాయ భేదాలు మేము పరిష్కరించ గోరుతున్నాము [illegible] నాయకం సంక్లిష్టమైనది [illegible] కాముక దేశాలఆశయం [illegible] మన ఉభయదేశాలకు ఆసక్తి ఉంది అందువల్లనే మనం ఒక గమ్యానికి వెళుతున్నాము" అని రస్క్ అన్నారు

పాలం విమానాశ్రయంలో శ్రీయుతులు టి టి. కృష్ణమాచారి యస్. కె పాటిల్ ఎ. కె సేన్ శ్రీమతి లక్ష్మి మీనన్ అమెరికా రాయబారి గాల్ బ్రైత్ ప్రభృతులు డీన్ రస్క్‌కు స్వాగతమిచ్చారు.

విద్యుచ్ఛక్తి, నీటి, కర్చులలో మంత్రుల తగ్గింపు

న్యూఢిల్లీ మే 2 (పి. టి ఐ)

మంత్రులు స్వగృహాలలో విద్యుచ్ఛక్తి నీటి ఖర్చులపై 200 రూపాయల మేరకు ఏప్రిల్ ఒకటో తేదీనుండి స్వచ్ఛందంగా తగ్గించు కున్నట్లుగా, గృహాలు, పునరావాస కార్యక్రమాల కేంద్రమంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా లోక్ సభలో డాక్టర్ సింగ్వికి లఖత పూర్వకంగా తెలియజేశారు

జీవరాసులపై కాస్మిక్ కిరణ ప్రభావం

ఉస్మానియా యూనివర్సిటీలో బెలూన్ ప్రయోగాలద్వారా పరిశోధన

హైదరాబాద్ మే 2

జీవరాసులపై కాస్మిక్ కిరణ ప్రభావంపై శాస్త్రీయ సమాచారాన్ని సేకరించే నిమిత్తం రేడియేషను జెనెటిక్స్ ప్రాజెక్టు క్రింద ఉస్మానియా యూనివర్సిటీలోనే ప్రయోగాలు జరిగాయి. ఈ రకంప్రయోగాలు భారతదేశంలో జరగటానికిదే ప్రథమం.

"డ్రాసోఫిలా మెలనాగాస్టర్" అనే జాతి కీటకాలను బెలూనుల సహాయంతో వాతావరణం పై పొరలలోకి సుమారు 20 మైళ్ళ ఎత్తుకు పంపించారు. బొంబాయిలోని టాటా శాస్త్ర పరిశోధనా సంస్థ తలపెట్టిన ఈ ప్రయోగాలను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తున్నది

వాతావరణంలో 20 మైళ్ళ ఎత్తున ఈ బెలూన్లయానం 6 గంటలపాటు జరిగింది. మూడు బెలూన్లలో పంపిన కీటకాలను తిరిగి పొందటంలో విజయం లభించింది ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ డాక్టర్ డి. యస్. రెడ్డి నిర్వహణలో ఈ ప్రయోగాలు జరుగుతున్నాయి.

వచ్చే సంవత్సరం ఇదేవిధంగా ఎలుకలను వాతావరణం పై భాగానికి పంపి మరికొన్ని ప్రయోగాలు జరుపుతారు.

ఎదీజలాల పంపిణీపై కేంద్ర అవార్డు:

"పునః పరిశీలన జరిగే అవకాశం లేదు

శ్రీశైలం పోచంపాడు ప్రాజెక్టులకు జూన్ నెలలో ప్రధాని శంకుస్థాపన చేయగలరని ముఖ్యమంత్రి ప్రకటన

మద్రాసు మే 2 (పి టి ఐ)

కృష్ణా, గోదావరి నదీజలాల పంపిణీపై కేంద్రప్రభుత్వం అవార్డు విషయమై పునఃపరిశీలన జరిగే అవకాశం ఉన్నట్టు తాను భావించడం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

ఈ సమస్యకు సంబంధించిన అంశాలన్నిటికి సాంగో పాంగంగా పరిశీలించిన మీదటనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని గైకొన్నదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఈ అవార్డు ఆంధ్రకు పూర్తిగా సంతృప్తికర నవభావంకాదని "అయితే ఈ వివాదానికి సంబంధించిన రాష్ట్రాలన్నిటికి 20 సంవత్సరాలపాటు ఎన్నో నిర్మాణాల పని ఉన్నది "అని ఆయన అన్నారు విలేకరుల గోష్ఠిలో ముచ్చటిస్తూ శ్రీ సంజీవరెడ్డి పై విధంగా అన్నారు.

నిర్మాణాత్మకమైన పనిని ప్రారంభించి భారతదేశాన్ని బలవంతమైన విజయాలను సాధిద్దాము అని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం జూన్ నెలలో ప్రధాని నెహ్రూ దక్షిణ రాష్ట్రాలలో పర్యటించనున్నారని, ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన సందర్భంలో ఆయన పోచంపాడు శ్రీశైలం ప్రాజెక్టులకు శంకుస్థాపనోత్సవం త్రివం జరుపుతారని శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

జలాంతర్గామి చోదనలో భారత నావికులకు శిక్షణ

లండన్ మే 2 (రాయిటర్)

జలాంతరాముల నడపడంలో భారత నౌకదళానికి చెందివారికి శిక్షణనిచ్చే కార్యక్రమం బ్రిటన్‌లో ఆరంభమైంది ఆరంభంలో ఇద్దరు అధికారులకు కి రిసాయికి చెందిన మరో 12 మందికి శిక్షణ నిచ్చారు.

బ్రిటిష్ నౌకాదళంలో ఈ విధంగా శిక్షణ పొందే నిమిత్తం మరికొన్ని బట్టలను బ్రిటన్ సంపదానికి సత్వరం చేశారు భారత నౌకాదళ శిక్షణ సంస్థలలో అతరువాత వారిని నియమిస్తారు

శ్రేయోభిలాషులారా!

మీరు మా సిగరెట్లను నిల్వ చేసి అమ్ముతారు వాటి ప్రచారానికి దోహదం చేస్తారు. కొనుగోలుదారు, ఉత్పత్తిదారునికి మధ్య మీరు వారధి వంటివారు మనదేశంలో సిగరెట్ మార్కెట్టులో విదేశీ గుత్తవ్యాపారులు కోట కట్టుకొని కూచొనడం మూలంగా, స్వదేశీ సిగరెట్ పరిశ్రమతో సహకరించడంలో మీరు కొన్ని కష్టాలను ఎదుర్కొనవలసి రావచ్చు. అయితే యీ కష్టాలు మిమ్ము నిరుత్సాహపరచకపోగా మిమ్ము మరింత ఉత్సాహవంతులను చేస్తాయి. స్వదేశీ మనస్తత్వముగల వ్యాపారులుగా ఎన్ని ఆటంకాలూ, అశక్తతలూ వున్నా, స్వదేశీ పరిశ్రమకు అండగా నిలుస్తారు. మీ చిత్త స్థైర్యము, అభిమానము, మీ కృషి, మీ విజయాలు — యివన్నీ ఈ స్వదేశీ పరిశ్రమకు పునాదులవంటివి.

ఈ పరిశ్రమ ఫలించి, ఉజ్వల భావి దిశగా పురోగమించడానికి మీ సహకారమే బాటవేస్తుంది.

స్వదేశీ సిగరెట్లనే అమ్మండి!
విదేశ మారకం పొదుపు చేయండి!



గోల్డెన్ టుబాకో కంపెనీ ప్రయివేట్ లి., బొంబాయి-56.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT-42 TEL. Greens' Advtg.

పంచాంగం

శుక్రవారం
3.5.1963

శ్రీ శోభకృత్తు సంవత్సర వైశాఖ శుద్ధ దశమి ఉదయం 11-28 వరకు పున్నమి రాత్రి 7-11 వరకు వర్జ్యం ఉదయం 9-34 మొదలు 11-20 వరకు దుర్ముహూర్తం లేదు.

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు మంది. ప్రతిమాలు మంది మూడు దినములు నిలకడ విక్రయాధిక్య పెరుగుదల.

రైతులకు:- పశువులు కొనుటకు మాత్రం మంచిది మామూలువస్తువులు చూచుకొనుటమంచిది

మంచిచెడ్డలు:- సంఘరాజకీయాలకు అధికారులను కలుసుకొనుటకు బాకీలు వసూలుచేయుటకు. బంధుమిత్రులతో వ్యవహరించుటకు. ప్రయాణాలకు. నిధి మాలకు అగ్రిమెంట్లకు మంచిది.

అదృష్ట సంఖ్యలు:- 6-4-1

ఆంధ్రభూమి

శుక్రవారం, మే 3, 63

బ్రిటన్, అమెరికాల వింత వైఖరి

మొత్తం మీద అగ్రరాజ్యాలు

అనబడేవాటికి యీ మధ్య ఇండియా గురించిన ధ్యాస ఎక్కువయింది. పొరుగు రాజ్యాల సంగతి పరేవరి. చైనా, పాకిస్తాన్‌లు మనకు ప్రత్యర్థులుగా తయారైనాయి కనక, అహరహమూ ఇండియా గురించే ఆలోచిస్తూ, మనకు హాని చెయ్యడమెలాగా అని పథకాలు వేస్తూంటాయి. బ్రిటన్ అమెరికాలకు ఆసియాలో బోలెడన్ని లాబాదేవీలున్నాయి. అమెరికాకూ పాకిస్తాన్‌కూ విడివడని అనుబంధాలున్నాయి, అమెరికా ప్రభుత్వం ముద్దుగా పెంచుకున్న దేశాలలో పాకిస్తాన్ ఒకటి. రోజుకువదిలక్షల డాలర్ల [illegible] (అనగా అర్ధకోటి రూపాయిలు) ఏదో రూపంలో అమెరికన్ కానుకలు పాకిస్తాన్‌కు ముడుతున్నాయి. అలాంటి పాకిస్తాన్ యిప్పుడు చైనా కౌగిలిలోకి పోతూంటే అమెరికన్ ప్రభుత్వానికి మహా వేదనగా ఉంది.

కరాచీలో జరిగిన "సెంటో" రాజ్యాల సమావేశం చాలా రక్తికట్టింగా ఉంది "సెంటో" సభ్య రాజ్యాల మూల సమస్యల చర్చకన్న ఇండియా గురించిన చింతనకే ఎక్కువ కాలాన్ని వినియోగించారు. కాశ్మీర్ సమస్య ఇండియా-చైనాలతగాయిదా చెబితే పాకిస్తాన్ చెలిమి - వీటినిచర్చించడంలో అవలంబించ వ్యాలు బెట్టకెట్టుకున్నారు. పాకిస్తాన్ పాలకుల నిజ స్వరూపం, వచ్చి అవకాశవాదం అమెరికాకూ కనువిప్పు కలిగించి ఉండాలిగాని, ఐతే మాత్రం అమెరికా పంచేయగలదు? మింగలేదు కక్కలేదు. ఇండియా యే చైనామీదదురాక్రమణ చేసిందని పాకిస్తాన్ ప్రతినిధి గంభీరంగా ఉపన్యసించారు. ఇండియాకు అమెరికా ఏగూతమూ సహాయం చేయకూడదని బెదిరించారు. చేసే ఇక్కడి పరిస్థితులు తారుమారై పరిస్థితి విపమిస్తుందని హెచ్చరించారు.

అమెరికా స్టేట్ సెక్రటరీ డీన్ రస్క్‌కు ఆ హెచ్చరికలు ఎలాంటి కనువిప్పు కలిగించాయో తెలియదుగాని ఇండియాకు ఆయుధ సహాయం చేయడాన్ని సమర్థించాడట. చైనావల్ల ఆసియాకు కలగబోయే ముప్పు ఎటువంటిదో డీన్ రస్క్‌కు బాగా తెలుసు. చైనాతో పాకిస్తాన్ చేస్తున్న చెలిమి కేవలం ఇండియాపై ద్వేషంవల్ల వేనని తెలుసు అన్నీ [illegible] పాకిస్తాన్ మ అమెరికా అరికట్టలేకండా ఉంది పరికదా. పాకిస్తాన్‌ను బుజ్జగించి ఎక్కువ ధనం గుమ్మరించడం ద్వారా, తన కూటంలో ఉంచుకోవాలని ప్రయత్నిస్తున్నది. ఉభయుల మధ్యా ఉన్న లావాదేవీలు అటువంటివి. పాకిస్తాన్‌లో అమెరికన్. మిలిటరీ స్థావరాలున్నాయి. అంచేత జాగ్రత్తగా అమెరికా ఏమీ అనలేని యిరుకు నితిలో ఉంది

కాశ్మీర్ విషయంలో కూడా పాకిస్తాన్ అవలంబిస్తున్న తలకిందుల వైఖరిని బ్రిటన్ అమెరికాలు చూస్తూ ఊరుకోవడం తప్ప ఏమీ చెయ్యలేకపోతున్నవి. పాకిస్తాన్‌కు అనుకూలంగా సమస్య పరిష్కారం అయితే బాగుండునని మల్లీ తహతహ. పాకిస్తాన్ పట్ల జాగ్రత్తకుండే అభిమానం ఉటువంటిది. అందుకనే ఏదోరీతిగా పాకిస్తాన్‌తో పరిష్కారం కుదురుకోవాలనిందని మన ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. ఇటు చైనా, అటు పాకిస్తాన్ - రెండిటితోనూ ఏకకాలమందు నిరోధం తెచ్చుకోవడంవల్ల ముప్పు రావచ్చునని అవ్యాపదేశంగా సూచిస్తున్నారు. పరిగ్గా యీ వైఖరిల్లనే అగ్లో - అమెరికన్ ప్రభుత్వాలు భారత ప్రజల అభిమానాన్ని పోగొట్టుకుంటున్నాయి ఒకటితో కమ్యూనిస్టు చైనామరొకటితో అమెరికానూ కౌగిలించుకుని కవటబాటకం ఆడుతున్న పాకిస్తాన్‌పట్ల ఏమీ అనలేక, పచ్చి అవకాశవాదాన్ని నిరోధించలేక ఇటు మనపై ఒత్తిడి తెచ్చే వారి ధోరణి విడ్డూరంగా ఉంది. కాశ్మీర్ సమస్యకూ, మునకిచ్చే యిచ్చుబోయే ఆయుధ సహాయానికీ ముడిపెట్టడం సహించరానిది. బ్రిటన్‌నుండి లార్డ్ మౌంట్‌బాటెన్ డంకన్ సాన్డ్స్ అమెరికానుండి డీన్ రస్క్.- అతిరథులందరూ వచ్చి కేంద్ర కేంద్రప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారు. మన రక్షణ అవసరాలను అంచనా వేస్తున్నారు. అంతవరకూ బాగానే ఉంది. కాని సహాయాన్ని పొందడంకోసం సంకాశ్మీర్‌ను పణంగా పెట్టాలనిగాని, తటస్థ విధానాన్ని విడవాడుకోవాలనిగాని మాచిస్తే మాత్రం భారతప్రభుత్వమూ, ప్రజలూ ఎంతమాత్రమూ అంగీకరించరు. ఇంతకూ అగ్లో - అమెరికన్ ప్రభుత్వాలు వాంఛిస్తున్న దేమిటో! కమ్యూనిజాన్ని ప్రతిఘటించడంకోసం పాకిస్తాన్‌ను పెద్ద ఆయుధాగారంగా మార్చివేశారు కాశ్మీర్‌నుకూడా పాకిస్తాన్‌కు అప్పగిస్తేగాని చైనా విజృంభణను అరికట్టడం అసాధ్యమని భావిస్తున్నారా? కాని చైనా విస్తరణకాంక్షను ప్రతిఘటిస్తున్నది ఇండియా; అంత అమెరికన్ సహాయాన్ని పొందిన పాకిస్తాన్ చైనా కౌగిల్లోకి పోయింది అప్పటికీ అగ్లో - అమెరికన్లకు వివేకోదయం కలగకపోతే అది ఇండియా బాధ్యతకాదు ఆ సత్యాన్నే డంకన్ సాన్డ్స్ డీన్ రస్క్‌లకు ప్రధాని నెహ్రూ నొక్కి చెప్పనున్నారు.

రాజ్యాంగం 15వ సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ మే 2 (పి టి ఐ.)

హైకోర్టు జడ్జీల పదవీ విరమణ వయస్సు పరిమితిని 62 సంవత్సరాలకు పెంచడానికి ప్రభుత్వోద్యోగులపై క్రమశిక్షణ చర్యలకు సంబంధించిన నిబంధనలను మార్పు చేయడానికి వీలు కల్పించే రాజ్యాంగం 15వ సవరణ బిల్లునులోక్ సభ నిన్న ఆమోదించింది.

రాజకీయ పర్యావలోకనం

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యకలాపాలు

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురించిన ఆరు గ్రంథాలను కిందటివారం హైదరాబాదునగరంలో ప్రఖ్యాత కవి రచయిత శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు ఆవిష్కరించారు. ఆ ఆవిష్కరణోత్సవ సభ చరిత్రగలదియ్యమైనట్టిది. దానికి రెండు కారణాలు ఉన్నాయి. అకాడమీ ఆరేళ్ళ చరిత్రలో మొదటి సారిగా ఒక సంవత్సరంలోనూ అన్ని గ్రంథాలు ప్రచురితమవడం ఆనవాయితీ పోవడం మొదటిది గ్రంథావిష్కరణ జరిపినవారు సదనిలో ఉన్న ముగ్గురు ఇతర అధికారులతో గాక సాహిత్య పాత్రులు అయిన కవి పుంగవుడు కావడం రెండవ కారణం. [illegible] ఆ గ్రంథాలు కూడ మహాకవ్యక్తులవి. వాటిలో [illegible] ఎ. తి. తి. పరబ్రహ్మశాస్త్రులు తెలుగు [illegible] సంస్కృత లోకి అనువదించిన శతకాలు శ్రీ కుందూరి ఈశ్వరదత్తు రచించిన జగోళశాస్త్రం ఉన్నాయి. ఆ గ్రంథాలన్నీ ముఖ్యమైనవి విలక్షణమైనవిగా

అకాడమీ కర్తవ్యం

తెలుగు సాహిత్యాన్ని అభివృద్ధి పరచి తెలుగు సాహిత్యంలో పరిపోత్కృష్టమైన గ్రంథాలను ఇతర సాహిత్య భాషలలోకి అనువదింపజేయడం ఇతర స్థానిక భాషలలోని సాహిత్యాన్ని తెలుగులోకి అనువదింపజేసి తెలుగు పాఠకులకు అందజేయడం సాహిత్య అకాడమీ ప్రధాన కర్తవ్యాలు. ఇలాగ భాషా పరిశోధనలను ప్రోత్సహించి ముద్రిత గ్రంథాలను ప్రచురించడం కూడా అకాడమీ విధులు. ఆధునిక భాషాధ్యయనాన్ని ప్రోత్సహించి జానపదసాహిత్యాన్ని సేకరించి ప్రచురించి అందజేయడమూ పోత్సాహిస్తూ చదవడం కూడ అకాడమీ ప్రధాన కర్తవ్యాలలో ఒకటి అంధ్రప్రదేశ్ అకాడమీగా రాష్ట్రంలో ఒక ప్రాంతీయ భాషగా గుర్తించబడిన ఉర్దూ భాషకు చెందిన సాహిత్యాన్ని అభివృద్ధి చేయడం గ్రంథ ప్రచురణను ప్రోత్సహించడం కూడ నిర్వహించవలసి ఉన్నది తద్వారా తెలుగు ఉర్దూ భాషలమధ్య సాంస్కృతికాన్ని పెంపొందింది ఉభయ భాషల ప్రజల మధ్య పారస్పర్య సద్భావాలను పటిష్టం చేయడానికి అవకాశం ఏర్పడగలదు.

అవిష్కరణోత్సవానికి అధ్యక్షత వహించిన [illegible] విశ్వనాథ్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ డి పరాశరి పిడి [illegible] ప్రఖ్యాత ఆంగ్ల సాహిత్య గ్రంథాలను తెలుగులోకి, తెలుగు గ్రంథాలను ఆంగ్లంలోకి అనువదించేటి ఆంగ్లసాహిత్యంలోని ఉత్తమ గ్రంథాలను తెలుగు పాఠకులకు అందజేయగలరని అభిప్రాయపడ్డారు. ఎంతో కార్యక్షమతగల కేంద్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షులు శ్రీంద తెలు

సి వి. హెచ్. రావు

పోవడమ్ అంగ్లంలోనుండి తెలుగులోకి తెలుగులో నుంచిఆంగ్లంలోకి చేసే అనువాదాలు కూడ పరిగ్గా ఉండకపోవడమ్ ఆంగ్ల భాషపట్ల ఆంగ్లసాహిత్యంపట్ల అవగాహన లేమివల్ల ఆధునికీకరిస్తూంది ఇలా సాహిత్య అకాడమీ యీ నూతన పరిశీలించి ఎంతవరకూ అనువదించగలమా పోత్సాహి చదవడం కూడ ఎకాడమీ ప్రధాన కర్తవ్యాలలో ఒకటి అంధ్రప్రదేశ్ అకాడమీగా రాష్ట్రంలో ఒక ప్రాంతీయ భాషగా గుర్తించబడిన ఉర్దూ భాషకు చెందిన సాహిత్యాన్ని అభివృద్ధి చేయడం గ్రంథ ప్రచురణను

సాహిత్య విమర్శ ప్రమాణాలు

ఈ గ్రంథాలను ఆవిష్కరించిన శ్రీ విశ్వనాథ సత్యనారాయణ పేర్కొన్న ఒక అంశాన్ని ముఖ్యంగా గమనించవలసి ఉన్నది తెలుగులో ప్రస్తుత సాహిత్య విమర్శలు తగిన ప్రమాణాలు లేవని, ప్రచురించిన గ్రంథాలను సక్రమమైన విలువ కట్టాలంటే అట్టి ప్రమాణాలు అవసరమని శ్రీ సత్యనారాయణగారు అన్నారు ఆంగంలో సాహిత్య విమర్శ ఒక ప్రత్యేక కళ, ఆంగ్ల సాహిత్య చరిత్రనుంచి మనంగుణపాఠం నేర్చుకోవలసి ఉంది.

సాహిత్య అకాడమీ తెలుగులోనూ, కొన్ని గ్రంథాలను ప్రచురించడానికి వచ్చే సంవత్సరానికి కార్యక్రమం నిర్ణయించుకున్నది ఆ ప్రయత్నంలోనూ ఆత్మ సాహిత్యలో ఎదురు చూస్తున్నాం. భాగవతం తెనుగు కథల ఉర్దూ అనువాదాలు ముద్రణకు సిద్ధంగా ఉన్నాయని అకాడమీ కార్యదర్శి తెలియజేశారు ప్రాంతీయ భాషలైన ఒరియా బెంగాలీ కాశ్మీరి పంజాబీ గుజరాతీ భాషల చరిత్ర కూడ ప్రచురించడానికి అకాడమీవారు తీర్మానించుకున్నారు

రచయితలకు ప్రోత్సహించడం గ్రంథాలను ప్రచురించడం ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ భాషాసంస్థలమధ్య అంతర్ సంస్కృతి సంబంధాలను పోత్సహించడంతోబాటు గ్రంథ ముద్రణ ఉన్నత ప్రమాణాలలో ఉండేటు చూడాలి. ప్రచురించిన గ్రంథాలు బాగా అమ్ముడు పోవాలంటే. బాగా రూపురేఖలు, ముద్రణ అత్యంత ఆకర్షణీయంగా ఉండడం అవసరం ఉత్తమ సాహిత్య గ్రంథాలు బహుళంగా అమ్ముడుపోయే అవకాశాలు తక్కువని మనకు అనుభవమే ఐనా, ఆ గ్రంథాల అమ్మకం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

ప్రచారం అవసరం

సాహిత్య అకాడమీ కార్యకలాపాలు. అకాడమీ ప్రచురణలకు ఇప్పటికంటె హెచ్చుప్రచారం అవసరం ప్రజల అవసరాలిమాలను విశేషంగా పొందడానికి సాహిత్యఅకాడమీ కృషిని ప్రజలకు బాగా తెలియేట్టుచేయాలి ఉర్దూ, తెలుగు సాహిత్యాల విషయంలో అకాడమీ కొనసాగిస్తూన్న కృషి ప్రజలకు తెలియజెప్పాలి. ఈ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని కృషి చేయకపోతే ప్రాంతీయభాషా సాహి

(మిగతా 6వ పేజీలో)

వివిధ వార్తలు

ఈ మధ్య హైదరాబాదులో చిత్రకళా విశేషకులగోష్ఠిలో మాట్లాడుతూ కేంద్ర సమాచార శాఖ రేడియో శాఖా మాత్యులు శ్రీ గోపాలరెడ్డిగారు ఏనిమాల సంగతి ఎత్తారు. వాటి కిడి వాటికి సంబంధించిన పత్రికా విమర్శలను గురించి ప్రస్తావించారు. "ఎన్నో లక్షలు ఖర్చుపెట్టి చిత్రాన్ని తీసిన తర్వాత ఎవరో దానిని ఒక్కమాటతో "చెత" అంటుక్కుగా ఉందనీ అనేస్తే ఇక నిర్మాత లేమిపోవాలి! అంటే వల్ల వారికెంతో నష్టం కలుగుతుందని" అన్నారువారు.

ఇంతలో ఎవరో "మరి ఇక సినిమాలు చాలా బావున్నాయనీ, అవి ఎలా ఉన్నా పొగడాల్సిందేనా" అని అడిగారు.

"అలా పొగిడేయమని కాదు. ఉన్న మంచికి ప్రాముఖ్య మెక్కువ ఇచ్చి" విషయాలుకూడా చానికి తోడుగా పత్రికావిసె వారికంత బాధ ఉండదు మరి కాగోని విషయాన్ని ఎత్తుకుని దానికే శీర్షికగా పెట్టి పదిమంది దృష్టిని గట్టిగా ఆకర్షించేటట్టు వ్రాసే నిర్మాతలు అర్థికంగా చాలా దెబ్బతింటారు" అన్నారు గోపాలరెడ్డిగారు.

"అంత మరీ ఘాటుగా మేము మాత్రం ఎలా వ్రాస్తామండి? రేపుమళ్ళీ వాళ్ళ దగ్గరనుంచి మాకు అడ్వర్ టైజ్ మెంట్సు రావాలి కదా" అన్నారు మరొకరు సభికుల నవ్వుల మధ్యలో.

ఒక్కటి మాత్రం నిజం మామూలు ప్రజానీకం, సినిమాలను ఎక్కువగా పోషించే జనం మాత్రం పత్రికలలో సమీక్షలు చూడరు.

సమీక్షలు బాగాఉన్నా, లేకపోయినా ఎవర్నీ ఆ తగా కదిలించవు సినిమాకి పత్రికలలో ప్రశంసమయిన ప్రచారం సమీక్షలు, అడ్వర్ టైజ్ మెంట్సు లభించిన చాలా సినిమాలు నాలుగో వాటికి తిరిగి వచ్చేసినవి లోలేదు.

అసలు సినిమాలు దెబ్బతినడానికి డబ్బు చేసుకోకపోవడానికి కారణాలు అనేకం ఉన్నాయి. పత్రికలలోని విమర్శలు అంతటి ముఖ్యమైన కారణం కానే కాదు విగువైన కథ. ఇతివృత్తం ఉన్న ఏ సినిమా ఇతరవరకు దెబ్బతిన్నట్టు కనపడలేదు అంతకాకా ఎందుకు, ఒక బలమైన సంఘటన ఉన్న సినిమా అయితే దెబ్బతినదు సామాన్యంగా.

వీటిని వదిలేసి ఎంతసేపూ ఏడుస్తూ ఒకపాటికి సరిపడేసి నొకటి, నువ్వుతూ పాడే పాటికి మరొకసీను, జానపద నృత్యానికి పరిపడే పలికడం చానికి తగిన ఒక సీను, ఇకపోతే ప్రణయానికి సంబంధించిన రెండు యుగళగీతాలు, చానికి తగిన తేలికపాటి దాన్సులు లాంటి పరుగులిడే నాయికా నాయకులతో విహారపు సీనులు, యాక్సిడెంట్లు, కోర్టు సీనులు వగైరా వగైరాలు .... ఇక కథ అంటారా, వీటన్నిటినీ ఏ ఒక్కటినీ వదిలేయకుండా ఒక చోట జేర్చేయడమన్నదే కథగా మనం అర్థంచేసుకోవాలి. హిందీ సినిమాలయితే తప్పని సరిగా నైట్ క్లబ్ సీనులు ఉన్న సీను ఉంటుంది. తెలుగులో అయితే తోడికోడళ్ళ సీనొకటి తప్పదు మరొక సంగతి మర్చిపోకూడదు కొన్ని ప్రత్యేకమైన సీనులు ప్రతి సినిమాలోనూ తప్పనిసరిగాఉండడానికి కారణం సినిమా పొటిమెంట్సేనట. ఫలానా సీను కనక లేకపోతే సినిమా దెబ్బ తింటుందనే మూఢ నమ్మకంఅట ఇటు సినిమా తిపేవారు పెంటిమెంట్స్ అటు సినిమా చూసేవారి పెంటిమెంట్స్ (సినిమా వారి దృష్టిలో) అన్నింటిని ఇముడ్చుకుని ఆ సినిమా తెరమీద కెక్కేటప్పటికి ఇక అది ఎంత అవకతవకలుగా తయారావుతుందో చెప్పనే అక్కర్లేదు.

లక్షలు పెట్టి సినిమాలు తీసే మాట వాస్తవమే. అంత పెద్ద పెట్టుబడి పెట్టేటప్పుడు కథా వగైరా అన్నీ ఆలోచించుకుని మరీ పని మొదలు పెట్టుకోవాలి అన్నచెప్పటానికి బెంగాలీ మరోమరాఠీ చిత్రాలను కొనేసుకోవడం చానికో సీనాలను సంఘటనలనో ఒకటి తీసుకోవడం చానికి మామూలు మోపలో పోపిన మిగతా సీనులను అతుకు పెట్టేసి చిత్రాన్ని నవరసభరితంగా తయారు చేసే పామను కోవడం.

ఈ పాటికి ఇప్పటికే ఎన్నోసార్లు ఎంతమంది నిర్మాతలు ఎన్నో రకాలుగా సినిమాలను తీస్తున్నా, రామాయణం భారతం మొదలైన పౌరాణిక గాథల చిత్రాలు ఎప్పటి కప్పుడు పాత పడకుండా విజయాన్ని సాధిస్తున్నాయంటే దానికి ముఖ్య కారణం చానిలోని బలమైన కథాసన్నివేశాలే (రమాదేవి)

సింహళంలో అత్యవసర పరిస్థితి రద్దు: ప్రధాని సిరిమావో ప్రకటన

కొలంబో, మే 2 (పి. టి. ఐ)

గత రెండు సంవత్సరాలుగా అమలులో ఉన్న అత్యవసర పరిస్థితిని రద్దు చేసినట్టుగా సింహళ ప్రధాని సిరిమావో నిన్న ప్రకటించారు.

నిన్న అర్ధ రాత్రి నుండి ఈ నిర్ణయం అమలులోకి వచ్చింది

1961 ఏప్రిల్ 17వ తేదీన ఫెడరల్ పార్టీ తలపెట్టిన సత్యాగ్రహోద్యమాన్ని పురస్కరించుకొని దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినటుగా సిరిమావో ప్రభుత్వం ప్రకటించింది. సంవత్సరం గడిచిన మీదట పత్రికల పై సెన్సార్ ఆంక్షలను ప్రభుత్వం తొలగించింది.

కూరగాయల నిల్వకు కొత్త విధానం

మాస్కో, మే 2

రష్యా సమాఖ్య దక్షిణప్రాంతంలో గల వొరొనెజ్ కెన్డ్రూట్ అండ్ వెజిటబుల్ ప్యాక్టరీలో కూరగాయలను నిలవచేసే కొత్త పద్ధతిని కనుగొన్నారు.

బంగాళాదుంప తెగులు నివారణ

రష్యాలో నూతన విధానం

మాస్కో, మే 2

బంగాళాదుంప పంటకు పట్టే ఒక రకం తీవ్రమైన తెగులును నివారించడానికి సోవియట్ శాస్త్రజ్ఞులు ఒక కొత్త పద్ధతి కనుగొన్నారు. ఈ వ్యాధిని కలుగజేసే క్రిములు మట్టిలో వుంటాయి ఎన్ని రసాయనిక పదార్థాలను చేసినా దీనిని నివారించడం సాధ్యంకాలేదు వాటిని చంపివేయగల ఇంకోరకం క్రిములను శాస్త్రజ్ఞులు కనిపెట్టారు ఈ క్రిములు విడిచివేసే ఒకరకం పదార్థం వ్యాధి క్రిములు పెరగకుండా అరికడుతుంది.

ఈ క్రిములు విడిచే పదార్థాన్ని లేబొరేటరీలో తయారుచేసి ప్రయోగాలు చేశారు. ప్రయోగాలు జయప్రదమయాయి. యీ పదార్థంవల్ల మనుషులకుగానీ జంతువులకుగానీ ఎటువంటి హానీ జరగదు.

హత్యానేరారోపణపైన మైలారం ఎల్లయ్య విచారణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మే 2

శ్రీ రూపేందర్ పెర్ షాద్ సాగల్ శివ ఏటి మెజిస్ట్రేటు మైలారం ఎల్లయ్యను హత్య. దొంగతనం నేరములకు. మంగళవారంనాడు విచారణకు పెట్టారు

కట్టెడాన్ గ్రామవాసి అయిన మైలారం ఎల్లయ్య, మహబూబ్ నగర్ జిల్లాలోని కౌలపల్లి గ్రామ కాపు రాజు చంద్రయ్యను ఉద్దేశ్యపూర్వకంగా వాత్య చేశాడని కొన్ని పత్రికా సమాచారాలు చంద్రయ్య వద్దనున్నరు 80 లు రొక్కమును అపహరించాడని నేరారోపణచేయబడింది

కామాటిపురా పోలీసుస్టేషను పరిధులలో తీగలకుంట గ్రామంలో గత ఆదివారం 28వ తేదీ రాత్రి జాతీయ సాంఘికోత్సవ సభ జరిగింది.

తుడి కనపడలేదని వెంకట్రాంటూ నగరానికి వచ్చిన చంద్రయ్య కొడుకు మణిపురం చంద్రయ్యకు సాక్ష్యం గుర్తించాడు

న్యాయ స్థానంలో మైలారం ఎల్లయ్య తరపున న్యాయవాది పరూ పోజరు వాదించారు. సెషన్సు కోర్టులో అతడి న్యాయవాది పోజరై వాదించ

శ్రీ ముజహూరుల్లా [illegible] ప్రభుత్వ తరపున పోజరై వాదించారు

చీరకు నిప్పంటుకుని యువతి దుర్మరణం

హైదరాబాదు మే 2 [illegible] యస్ ఎస్ కామాటిపురాలో నివసిస్తున్న ఆయేషా బాతూన్ అనె 25 సంవత్సరాల యువతి నిన్న రాత్రి ఒక దీపాన్ని పట్టుకొని వస్తుండగా, ప్రమాదవశాత్తు ఆమె చీరకు నిప్పంటుకొని వళ్ళంతకాలి మరణించింది.

పక్క ఇనస్పెక్టరు శ్రీ శివదయాళ్ వెంటనే ప్రమాదస్థితికి వెళ్ళి 174 సి.ఆర్.పి.సి సెక్షన్ క్రింద కేసును రిజిస్టరుచేసి ఆయేషా మృతదేహాన్ని పరీక్ష నిమిత్తం ఆస్పత్రికి పంపారు.

ఇండియాకు కామన్వెల్త్ దేశాల సైనిక సహాయం

లండన్, మే 2

భారతదేశానికి ప్రస్తుత కార్యక్రమం ప్రకారం రూ. 2,00,00,000 ఆయుధ సహాయం కామన్ వెల్త్ దేశాలు అందజేయనున్నవి. ఇండియా పాకిస్తాన్ లకు చేసే సైనిక సహాయంగురించి ఒక పత్రికకు చేస్తూంటే అని శ్రీ పాట్రిక్ వాల్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా కామన్సు సభలో కామన్ వెల్త్ వ్యవహారాలూ పరవళాళాళ మంత్రి శ్రీ డంకన్ శ్యాన్ ఈ సంగతి చెప్పారు. ఇంకా ఇట్లా అన్నారు.

డిసెంబరు 31వ ఈ సభలో నేను ప్రకటించిన ఎన్నాట్ల ప్రకారం చైనాదాడి సమయానికి ఎదుర్కొనేందుకు భారతదేశానికి ఆయుధాలకు బ్రిటన్, అమెరికా ప్రభుత్వాలు పంపించుతూనే ఉన్నవి. అప్పుడప్పుడు కొన్ని ఆయుధాలు బ్రిటను నుంచి పాకిస్తాన్ కొంటున్నదేమోకాని, ఆ దేశానికి అవసరమయ్యే ఆయుధాలలో అధిక భాగం ఒక ఒప్పందం ప్రకారం, అమెరికా మంచే తీసుకొంటున్నారు"

కామన్ వెల్త్‌లోని ఈ రెండు దేశాలకూ బ్రిటను సప్లయ్ చేస్తున్న ఆయుధాలలోనివి ఎంతకో అని శ్రీ వాల్ అడిగారు. ఇంకాఇట్లా అన్నారు. ఈ రెండుదేశాలకూ చేసే సహాయంలో తేడా అనేదేమైనాఉంటే, విదేశీ దురాక్రమణను నిరోధించడానికి మాత్రమే ఇండియాకు కొంచెం ఎక్కువసహాయం ఇవ్వడం జరుగుతున్నదని ఈసభలోని మనకు పాకిస్తాను అంటే గౌరవం కలదనీ ఇట్టి పరిస్థితులలోనే పాకిస్తాను ఉంటే ఆదేశానికి ఇదేవిధంగా సంపిస్తానుని మీరు స్పష్టంచేసారా"

శ్రీ శాన్స్: "ఈ రెండు సందర్భాలకూ పోలిక లేదనేకంటాను. మన సహాయ కార్యక్రమంలో ఆయుధాల సప్లయ్ సాధారణంగా ఉండదు.

"బ్రిటను నుంచి ఆయుధాలమనొంటున్నది. పాకిస్తాను విపత్కర ప్రమాదమును ఎదుర్కొంటున్న కారణానే ప్రత్యేక పరిస్థితులలో భారత దేశానికి ఆయుధాలను సప్లయ్ చేశాము.

శ్రీ జాను స్టాన్ (లేబర్) "శాంతి భద్రతల పరిస్థితి లో ఐతే భారత దేశానికి సంపించిన లేదా సప్లయ్ చేసామని మాట ఇచ్చిన ఆయుధాల విలువ ఎంత చెప్పడానికి వీలవుతుందా!

శ్రీ శాన్స్ "ప్రస్తుత విపత్కర పరిస్థితి కార్యక్రమం ప్రకారం మనమూ కామన్ వెల్త్‌లోని ఇతర దేశాలూ పౌ 2,00,00,000 ఆయుధాలను భారతదేశానికి సప్లయ్ చేయడం జరుగుతుంది -అమెరికా కూడా అంతే విలువగల ఆయుధాలను సప్లయ్ చేస్తుంది."

ఆర్థిక సహాయం

కామన్వెల్త్‌లో ఏప్రిల్ 30 నుంచి మే 1 వరకూ జరిగే సమావేశంలో 1963 64 లో భారతదేశానికి యొక్క ఆర్థిక అవసరాల పరిశీలన జరుగుతుందని కామన్సు సభలో బ్రిటన్ ఆర్థిక శాఖలో మంత్రి శ్రీ డూకాసుచెప్పారు

వైశాఖ ప్రసంగం కారణంగా భారతదేశం యొక్క రక్షణ వ్యయం పెరిగినది. ఆ కారణాన ప్రస్తుత పంచవర్ష ప్రణాళిక ఖర్చు తగ్గించ వలసరం లేకుండా భారతదేశానికి ఆర్థిక సహాయం ఇచ్చే దేశాలు - సహాయం మొత్తాన్ని ఎక్కువ చెయ్యాలని కోరే విషయమై నిర్ణయం జరిగినదాం అని శ్రీ రెజిన్ాల్డ్ ప్రెంటిస్ అడిగారు.

నిర్ణయమేమీ జరగలేదన్నారుమంత్రి అన్ని విషయాలనూ పరిశీలించుతని భారత దేశానికి ఆర్థిక సహాయం ఇచ్చే దేశాలు భారతదేశం యొక్క అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకునే నిర్ణయం జరుగుతుంది.

కార్మికులకు నగర కార్పొరేషన్ స్థాయిసంఘ అభినందనలు

(ఆంధ్ర భూమి ప్రతినిధి)

హైదరాబాదు. మే 2

విజయవంతంగా ప్రజాస్వామిక వ్యవస్థను వెలార్పేందుకై సోషలిస్టు సమాజ స్థాపనలక్ష్య సాధనకై సమిష్టితంగా కృషి పల్పుతున్నందుకు నగర కార్పొరేషన్ స్థాయీ సంఘం కార్మికులను అభినందించింది.

విద్రోహకర శత్రులైన కమ్యూనిస్టు చైనా చేసిన దురాక్రమణను ప్రతిఘటించడానికై కార్మికులంతా సంఘటితంగా దేశరక్షణ కార్యక్రమంలో పాల్గొనుటకైనందున, భారతదేశ కార్మికోద్యమ చరిత్రలో ఈ ఏడు వచ్చిన "మేడే"దినోత్సవాలకు ప్రత్యేకప్రాధాన్యత ఉన్నదని కమిటీ అన్నది.

హఠాత్తుగా చైనా జరిపినదాడి కారణంగా ఏర్పడిన గందరగోళ పరిస్థితి అత్యవసర పరిస్థితి కాలంలోను దేశం మొత్తంమీద కార్మికులు ముఖ్యంగా అంటనగరాల లోనివారు ఏ విధమైన సమ్మెలు సంఘర్షణలు లాకౌట్లకు దారితీసే పరిస్థితులను కల్పించకుండా రక్షణ కృషిలో పాల్గొనడంలో సహకరించి అందన నిలవడంలో వారు చూపిన ప్రశాంతతలో, ఉర్మి శ్లాఘనీయమని కమిటీ ప్రశంసించింది.

లిస్బన్‌లో మేడే ప్రదర్శనం పైకొల్పులు

కార్మికులలో ఒకరి మరణం

లిస్బన్, మే 2 (రాయిటర్)

మే డే రోజు జరుగుతున్న కార్మికులను చెదరగొట్టేందుకై విన్న ఇక్కడ పోలీసులు కాల్పులు జరిపారు. ప్రదర్శకులలో ఒకరు అమ పులు గోల్పోయారు.

కన్సర్వేటివ్ పక్ష పత్రిక కార్యాలయంపై ప్రదర్శకులు రాళ్ళు రువ్విన్నట్టు ఆరోపిస్తూ నిన్న రాత్రి అధికార ప్రకటన వెలువడింది.

గ్రామీణ స్వచ్ఛంద సేవక దళం

పశ్చిమ బెంగాల్ లో 9 లక్షల మందికి భారీయెత్తున శిక్షణ కార్యక్రమం

న్యూఢిల్లీ మే 2

పశ్చిమ బెంగాలులో యింత వరకూ మనూరు 8 లక్షల మంది యువకులు గ్రామీణ స్వచ్ఛంద సేవకదళంలో చేరారు మరో 16 లక్షల మంది రక్షణ గ్రామీణ బ్యాంకు పథకం క్రింద శ్రమదానం ప్రకటించారు

ఈ పథకాన్ని విజయవంతం చేయడానికి బహుళ ఒక్క పశ్చిమ బెంగాలు రాష్ట్రంలో చేపడ్డ ఉన్న జాతీయ సరహద్దు మండలి ఏర్పడింది. ఆరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బి. సి. సేన్ ఆ మండలికి అధ్యక్షులు పనూజాతి వృద్ధిశాఖ, సంబంధిత శాఖల ద్వారా ప్రతిగ్రామం లోనూ. లేదా గ్రామ సముదాయం లోనూ గ్రామీణ స్వచ్ఛంద సేవకదళం రక్షణ గ్రామీణ బ్యాంకు ఏర్పడేటట్టు చర్యలు తీసుకొన్నారు.

ప్రజలలో చెలరేగిన ఉత్సాహాన్ని నిర్మాణాత్మక కృషికి మళ్లించడం యీ సంస్థల జాతీయత రాష్ట్ర సంతటా ఏర్పడిన గ్రామీణ స్వచ్ఛంద సేవకదళాలకు అన్వయిస్తుంది. దళసభలూ మొత్తం దాదాపు 5 లక్షల

సెంటో సమావేశంలో ఇండియాపై పాక్ దుష్ప్రచార యత్నాల వైఫల్యం

ఇండియావల్ల ముప్పు ఏర్పడినట్టు పాకిస్తాన్ వాదించగా చైనాయే ప్రమాదకరమని రస్క్ ప్రభృతుల ప్రతివాదన

కరాచీ, మే 2 (పి. టి. ఐ.

సెంటో కూటమి రాజ్యాల మంత్రుల సమావేశంలో భారత దేశ విషయానికి పెద్దభావ్యత ఇవ్వలేదనట్టు ద్యోతకమైనది.

రెండు రోజులపాటు జరిగిన ఈ సమావేశం నిన్న ఇక్కడ ముగిసింది.

భారత దేశ పరిస్థితిపట్ల వివిధ దేశాల ప్రతినిధులు విభిన్నాభిప్రాయాలు ప్రకటించారని సెంటో కూటమి ప్రధాన కార్యదర్శి జాకర్ ఖాన్ విలేకరులతో అన్నారు. టర్కీ, ఇరాన్, పాకిస్తాన్, బ్రిటన్, అమెరికాలు తమ తమ జాతీయదృక్పథాల ప్రాతిపదికపై అంతర్జాతీయ పరిస్థితిపై అభిప్రాయపడినట్లు ఆయన అన్నారు

భారత సహాయంపట్ల పాక్ ఆందోళన

ఇండియాకు విశ్వమ రాజ్యాలు ఆయుధ సహాయం చేయడం పట్ల పాకిస్తాన్ ఆందోళన వ్యక్తంచేసినదని ఆయన అన్నారు. భారత-చైనా వివాదాన్ని సమర్థనపై పాకిస్తాన్ తన అభిప్రాయాలను కూడా వ్యక్తపరిచింది

కమ్యూనిస్టేతర రాజ్యాలవల్ల తమ దేశ భద్రతకు ప్రమాదం ఉన్నదనే పాకిస్తాన్ అభిప్రాయాన్ని ఇతర సభ్య రాజ్యాలు అంగీకరించాయా అని ప్రశ్నించగా ఈ విషయంపై పరిశీలనకు అభిప్రాయానికి ఎట్టి ఏకగ్రీవ తీర్మానం లేదనిదని ఆయన అన్నారు

ఈ సమావేశ చర్చలు రహస్యంగా జరిగాయని, కాశ్మీర్ సమస్యను చర్చించినదిగా పాకిస్తాన్ కోరలేదని ఆయన అన్నారు

కాశ్మీర్ తదితర సమస్యలపై పాకిస్తాన్ వైఖరికి ఇతర సభ్యరాజ్యాలు సమాధానం చెప్పలేదని ఆయన అన్నారు.

"సెంటో కూటమి ప్రాంతానికి చైనా వల్ల ముప్పున్నదని పేర్కొన్నారు. తమ పాత్ర భోధ్యాపరంలో పేర్కొన్నారు కదా! ఇండియాను ఎందుకు పేర్కొన్నారు?" అని ఒకరు ప్రశ్నించారు

ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. కొన్ని దేశాలకు ఇండియావల్ల ముప్పు ఉండవచ్చు మరికొన్ని దేశాలకు ప్రమాదం లేకపోవచ్చు

భారత దేశ పరిస్థితిని వివిధ ప్రతినిధి వర్గాలు భిన్నరూపాలుగాని వివరించాయని ఆయన అన్నారు

సెంటో కూటమి నుండి వైదొలగి పోతే తామునిసభ్యరాజ్యాలు తెరదీకచ లేదని మరో ప్రశ్నకు ఆయనసమాధానమిచ్చారు

ఈ కూటమి ప్రాంతంలో అస్థిరమైన పరిస్థితి కల్పిస్తున్నారని ఏ సభ్య రాజ్యాలు మరో సభ్య రాజ్యపై ఫిర్యాదు చేయలేదని ఆయన అన్నారు

సెంటోకూటమికి సైనికదళం

సెంటో కూటమి సంయుక్త సైనిక దళ ఏర్పాటు ప్రశ్న ఈ సమావేశంలో కూడా మళ్ళీ వచ్చినదనీ ఈవిషయంపై ఇప్పుడే నిర్ణయం గైకొనడం తొందరపాటే కాగలదని డాక్టర్ ఖాన్సాహెబ్ అన్నారు.

సెంటో కూటమి రాజ్యాల మంత్రుల సమావేశం వచ్చేసారి వాషింగ్టన్‌లో జరగాలని ఎందుకు నిర్ణయించారనీ అమెరికా సభ్యరాజ్యం కాకపోయినా పరిశీలకునిగా అదేశ ప్రతినిధి ఈ సమావేశంలో ఎందుకు పాల్గొన్నారనీ ప్రశ్నించగా ఆయన ఇలా సమాధానమిచ్చారు.

"ఈ విషయం నిర్ణయం గైకొనడం కాత్రేమీ కాదు. ఎప్పుడూ జరగనిదీ కూడా కాదు."

ఈ సమావేశ చర్చలలో ఇష్టసాధన విషయం వచ్చినదా అని ప్రశ్నించగా "కొంతమంది సభ్యులు ఆ విషయం ప్రస్తావించారు" అని ఆయన సమాధానమిచ్చారు

ప్రకటన

ప్రపంచంలో శాంతి భద్రతలను మెరుగుపరచాలనే లక్ష్య సాధనకు తమ తమ ప్రభుత్వాలు సర్వవిధాలా కృషి చేయడానికి కృతనిశ్చయమై ఉన్నాయని పేర్కొంటు ఈసమావేశానంతరం సభ్య రాజ్యాలన్నీ ఒక ప్రకటన చేసారు

కృషమూ నిశ్చితమూ అయిన రక్షణలతో నిరాయుధీకరణ ఉప్పందం కుదుర్చుకోవడం ఈ కూటమి లక్ష్యమనీ అయితే ఈలోగా అత్యంత మెలకువతో ఎదుర్కొనడానికి ఈ కూటమి కొనసాగాలనీ ఈ ప్రకటనలో పేర్కొన్నారు

"ఈ కూటమి తన బలాన్ని కాపాడుకోవడం ద్వారా ప్రపంచ సమస్యల పరిష్కారంలో కృషి కొనసాగించాలి" అనికూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

వచ్చే సంవత్సరం మే నెలలో వాషింగ్టన్‌లో మరో సమావేశం జరపాలని నిర్ణయించినట్టు మంత్రి మండలి ప్రకటించింది.

అయూబ్-హోమ్ సమావేశం

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌తో బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోమ్ నిన్న ఉదయం గంటసేపు సమావేశమయ్యారు

భారత-పాకిస్తాన్ సంబంధాలపై ముఖ్యంగా కాశ్మీర్ సమస్యపై వారు చర్చలు జరిపినట్టు తెలుస్తున్నది.

అయుబ్ ఖానుతో శ్రీ డంకన్ శాండ్స్ గత సోమవారంనాడు రెండు గంటలసేపు చర్చలు జరిపారు.

శ్రీ చవాన్‌తో మౌంట్‌బాటెన్ చర్చలు

న్యూఢిల్లీ, మే 2 (పి టి ఐ.)

బ్రిటను ప్రధాన సేనానిలారు మౌంట్ బాటెన్ భారత రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్‌తో నిన్న 45నిముషాలపేపు చర్చలు జరిపారు.

ఛస్టర్ బౌల్స్ నియామకానికి సెనేట్ ఆమోదం

వాషింగ్టన్, మే 2. (రాయిటర్)

ఇండియా రాయబారిగా చస్టర్ బౌల్స్ నియామకాన్ని అమెరికా సెనేట్ ధృవీకరించింది

కైరోలో "జోర్డాన్ విమోచనదళం" ఏర్పడినదట

బీరూట్, మే 2

మేజర్ జనరల్ అలీఅబూ నాయర్ నాయకత్వాన కైరోలో "జోర్డాన్ విమోచనదళం" ఏర్పడినదని, అదళమే ఇటీవల జోర్డాన్ ప్రధాని హరీఫ్ బిన్ నాయర్‌ను హత్యచేయడానికి పురమాయించినదని ఇక్కడ ఒక కట్టుకథ వినవచ్చింది

జోర్డాన్ ప్రధాని పై ఇటీవల హత్యాయత్నం జరిగిన విషయం పాఠకులకు విదితమే

జోర్డాన్‌లో నాయకత్వాన్ని అంత మొందించి రివల్టీ దేశంగా అవతరింపచేయడానికి కృతనిశ్చయులైన పదిమంది సభ్యులు ఈ దళంలో ఉన్నారనీ, దీనికి ఈజిప్ట్ మద్దతు ఉన్నదనీ కూడా ఇక్కడ వినవచ్చింది

ఈనెల 7లోగా కాశ్మీర్ చర్చలపై లోక్‌సభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, మే 2 (పి.టి.ఐ)

ఇటీవల సంభవించిన వివిధ పరిణామాలపై ఈసమావేశం వాయిదాపడే లోగానే పార్లమెంటులో ప్రకటన చేయగలనని ప్రధాని నెహ్రూ నిన్న లోక్‌సభలో అన్నారు

ఈనెల ఏడవ తేదీతో ప్రస్తుత సమావేశం వాయిదా పడనున్నది

కాశ్మీర్ తదితర సమస్యల గురించి భారత పాకిస్తాన్‌ల మధ్య జరిగిన చర్చలపై ఈనెల ఏడవ తేదీన రాజ్యసభలో ప్రకటన చేయగలమని సర్దార్ స్వరణ్ సింగ్ నిన్న రాజ్యసభలో తెలిపారు.

కాశ్మీర్‌పై సభలో ప్రకటన చేయమన్నారా అని నిన్నటి సమావేశం వాయిదా పడేముందు సర్దార్ స్వరణ్ సింగ్‌ను స్పీకరు అడిగారు. దీనిపై తానేమీ ప్రకటన చేయబోవడం లేదని సర్దార్ స్వరణ్ సింగ్ సమాధానమిచ్చారు

పెక్కు మంది సభ్యులు అభ్యర్థించినందు వల్ల ఈరోజునే కాకపోతే రెండు రోజుల్లో ప్రకటన చేస్తారా అని అడుగుతున్నానని స్పీకరు అన్నారు

ఈ సమయంలో ప్రధాని గాని "ఇటీవల సంభవించిన సంఘటనలపై సమావేశం వాయిదా పడేలోగానే ప్రకటన చేయగలనని ఆశిస్తున్నాను" అని అన్నారు.

"వివిధ హోదాలలోగల వ్యక్తులు ఇప్పుడు ఇక్కడకు వచ్చారు. వారితో సంప్రదింపులు జరుపుకున్నాము. ఈ సంప్రదింపులు పూర్తి అయిన పిమ్మట ప్రకటన చేయడం జరుగుతుంది ప్రస్తుత సమావేశం వాయిదా పడేలోగానే ఈ ప్రకటన చేయగలనని ఆశిస్తున్నాను" అని కూడా ప్రధాని అన్నారు

మరి 469 మంది భారత యుద్ధఖైదీల విడుదల

న్యూఢిల్లీ, మే 2

బాలుగునందలఆర వె తొమ్మిదిమంది భారత యుద్ధఖైదీలుగల బాలవసటుకు శిబిరం డివిజన్‌లోని సమీపాన ఇండియను రెడ్ క్రాసుకు నిన్న ఉదయం వైనా అప్పగించింది

ఈ జట్టులో అధికారులుకాని జూనియర్ కమీషన్ ఆఫీసరులు కాని లేరు: అర్హులైన పైనికులు 27 మంది ఈ జట్టులో ఉన్నారు.

పయనీర్ కోర్ కూ మద్రాస్ రెజిమెంటుకూ చెందినవారే ఈ జట్టులో ఎక్కువమంది ఉన్నారు.

చైనా వైఖరిపట్ల రష్యా కమ్యూనిస్టుపార్టీ వర్గాల ఆందోళన

మాస్కో వెళ్ళివచ్చిన హారిమన్ వ్యాఖ్య

వాషింగ్‌టన్, మే 2 (రాయిటర్)

పెకింగ్ వాయకుల వైఖరి సోవియట్ కమ్యూనిస్టు పార్టీ వర్గాలలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నట్టు ఇటీవలనే మాస్కో వెళ్ళివచ్చిన అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి అవరెల్ హారిమన్ నిన్న ఇక్కడ వ్యాఖ్యానించారు.

టెలివిజన్ గోష్ఠిలో ప్రశ్నకుసమాధానమిస్తూ ప్రపంచ కమ్యూనిస్టుఉద్యమ నాయకత్వంకోసం పెకింగ్ మాస్కోనుపనాలు చేస్తున్నదనీ కొన్ని దేశాలలో చైనీస్ ప్రాబల్యం పెరుగుతున్న సూచనలున్నాయనీ హారిమన్ అన్నారు.

మాస్కోలో కృశ్చేవ్ తదితర ప్రముఖ న్యాయకులందరూ చైనీస్ కమ్యూనిస్టులతో వర్ధిల్లిన వివాదంతోనే సతమతమౌతున్నట్టు తనకు అభిప్రాయం కలిగినదని హారిమన్ అన్నారు

ఆఫ్రికా మధ్య ప్రాచ్యం లాటిన్ అమెరికాలతోసహా పెక్కుదేశాలలో సోవియట్ విదేశాంగ విధానం భగ్నమైనదని ఆయన అన్నారు.

కాని సోవియట్ ప్రధానితో జరిపిన చర్చలలో కృశ్చేవ్ మన్నికైన అధికార స్థానంలో ఉన్నట్టే కనిపించారని హారిమన్ అన్నారు.

భారత సహాయక సంస్థ సమావేశం జూన్ నెలకువాయిదా

వాషింగ్టన్, మే 2 (పి. టి. ఐ)

ప్రపంచ బ్యాంకు ఏర్పాటు చేసిన భారత సహాయక సంస్థ సమావేశం రెండు రోజుల పాటు కొనసాగిన తరువాత వాయిదా పడింది జూన్ 4, 5 తేదీలలో తిరిగి పారిస్‌లో సమావేశం జరిగినప్పుడు ఏ దేశం ఎంత వరకు ఇచ్చేదీ సభ్య దేశాలు వాగ్దానాలు చేస్తాయి.

భారత సహాయక సంస్థ సభ్య దేశాల ప్రతినిధులు ఈ సమావేశంలో ఇండియా మూడవ ప్రణాళిక మూడవ సంవత్సరం విదేశ మారక ద్రవ్యం అవసరాలను గూర్చి ప్రాథమిక చర్చలు జరుపాయి.

ఆస్ట్రేలియా బెల్జియం, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ ఇటలీ జపాన్, నెదర్లాండ్స్, బ్రిటన్ అమెరికా ప్రభుత్వాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

ఇండియా ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి (శ్రీ యల్. కె. ఝా కూడా సమావేశంలో పాల్గొన్నారు.

ఇండియా ఎదుర్కొంటున్న సమస్యలు, ఇంతవరకు సాధించిన విజయాలనుగూర్చి శ్రీ ఝా చాలా చక్కని చిత్రాన్ని సమావేశంముందు ఉంచారు.

ప్రణాళికేతర నిధులలుండి కనీసపరతు లపై ఇండియాకు అత్యధిక సహాయం చేయవలసిన అవసరాన్ని ఆయన విశదీకరించినట్టు తెలుస్తున్నది.

ఇండియా అభిప్రాయాన్ని ప్రపంచ బ్యాంకుతోసహా ఇండియాకు సహాయం చేస్తున్న అమెరికావంటి దేశాలు బలపరుస్తున్నాయి.

చైనా జరిపిన దాడివల్ల ఏర్పడిన రక్షణావసరాలను దృష్టిలో ఉంచుకొని సభ్యదేశాలు ఇండియా అభ్యర్థనలను సానుభూతితో పరిశీలించినట్లు తెలుస్తున్నది.

ఇండియా తృతీయ ప్రణాళిక మొదట రెండు సంవత్సరాలలో సాధించిన విజయాలను భవిష్యత్తులో కావలసి ఉన్న అవసరాలను పరిశీలించిన ప్రపంచ బ్యాంకుప్రతినిధివర్గం సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ సమావేశంలో చర్చలు సాగాయి ప్రణాళిక మొదటి రెండుంపవత్సరాలలో మందకొడిగా సాగిన, పారిశ్రామికాభివృద్ధి గురించి వ్యవసాయోత్పత్తి అభివృద్ధి కుంటుపడటం గురించి పైవేటు రంగంలోలేక ప్రభుత్వరంగంలోగల ప్రాజెక్టులనిర్వహణలో జరుగుతున్న జాప్యం గురించి ఇండియా పారిశ్రామిక విధానం మూతన బడ్జెటును గురించి సభ్యులు ఇండియా ప్రతినిధిని ప్రశ్నించారు.

సహాయక సంస్థ చేస్తున్న సహాయం హామీలు 1961 సంవత్సరం జూన్‌లోగాని తెలియరాలేదని ఆ కారణంగా పారిశ్రామికోత్పత్తిలో అనుకున్నంత అభివృద్ధి కలుగలేదని శ్రీ ఝా చెప్పారు.

హామీలు లభించినప్పటికీ వ్యక్తిగతంగా అయా దేశాలతో సంప్రదింపులు జరుపడం సాంకేతిక వ్యవహారాలు చూడడం, ప్రత్యేకమైన ప్రాజెక్టులకోసం కావలసిన యంత్ర సామగ్రికి ఆర్డర్లు పంపడం మొదలైన వాటి కారణంగా ఆలస్యం జరిగిందని, ఉత్పత్తి అభివృద్ధి మందగించడానికి హేతువులని శ్రీ ఝా వివరించారు.

ప్రణాళికేతర నిధుల నుండి సహాయం లేపే టట్లయితేనే సత్వర ఫలితాలు చేకూరగలవని శ్రీ ఝా సమావేశంలో స్పష్టీకరించారు.

వ్యవసాయోత్పత్తి అభివృద్ధి మందకొడిగా సాగడానికి కారణం వెలుతురు చెదరు వాటుగా కొన్ని సంవత్సరాల ఉత్పత్తి అంకెల్ని తీసుకొని అభివృద్ధి కుంటుపడిందనడం అన్యాయమని భారత ప్రతినిధి అన్నారు

సికిందరాబాద్‌లో గృహనిర్మాణ పథకాలు

కంటోన్మెంట్ బోర్డు వైఖరివల్ల అవరోధం

శ్రీ ఎ రాఘవరెడ్డి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు మే 2

సికిందరాబాదు ప్రాంతంలో తగినంత స్థల వసతి లభ్యం కానందున అక్కడ గృహ నిర్మాణ పథకాలను చేపట్టలేదని, ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస అధ్యక్షుడు శ్రీ ఎ. రాఘవరెడ్డి నిన్న సాయంత్రం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

కంటోన్మెంట్ ప్రాంతంలో నివాస గృహాలకు అనుకొని ఉన్న ఖాళీస్థలాలలో గృహ నిర్మాణ పథకాలను ప్రారంభించడానికి అనుమతి నివ్వాల్సిందని కంటోన్మెంట్ బోర్డును కోరామని అన్నారు.

కంటోన్మెంట్ బోర్డు నిర్దేశాల ప్రకారం వ్యవహరించడమే గాక గృహ నిర్మాణ సంస్థ తయారు చేసిన ప్లానులను పనులు ప్రారంభించి నప్పుడు తమ ఆధ్వర్యపేక్షణ క్రిందే జరుగవలానికి కూడా సంస అంగీకరించిందని అయినప్పటికీ కంటోన్మెంట్ బోర్డు దీనికి అంగీకరించ లేదని అన్నారు కంటోన్మెంట్ ప్రాంతంలో నివాస గృహాలు మధ్య విస్తృతంగా ఖాళీ స్థలాలున్నవనీ, కంటోన్మెంట్ బోర్డు అంగీకరించే పక్షంలో ఆ స్థలాలలో గృహ నిర్మాణ సంస్థ అన్ని విధాలా తగిన కాలనీలను నిర్మిస్తుందని తమ సంస్థ చేసిన ప్రతి విజ్ఞప్తిని వారు పెడచెవిన పెడుతున్నారని అన్నారు.

అదే కొనగోలు పద్ధతిపై దరఖాస్తుదార్లకు ఇండ్లను కేటాయించే పద్ధతికి సంబంధించి సంస్థ నేటి ఉదయం ఒక నిర్ణయాన్ని గైకొన్నదని మల్లేపల్లి వర్గ మధ్యాదాయ వర్గాలవారికి దరఖాస్తులు వారిగా విడిఇండ్లను అల్వాయాయవరాల వారికి దరఖాస్తులను లాటరీ పద్ధతిపైన కేటాయింపులు జరుగుతవనీ ఈ నియాలు మల్లేపల్లి ప్రాంతాలకు తప్పే పరిమితంచేసామని అన్నారు

అద్దె కొనగోలు పద్ధతిన కేటాయించిన ఇండ్లను ఎక్కువ ధరలకు అమ్ముకుంటున్నారని వచ్చిన విమర్శకు సమాధానమిస్తూ, ఈ విషయం కొంత కాలంగా సంస్థ దృష్టికి వచ్చిందని, ఆ విధంగా అనినీతిపరులు జరిగినట్టు రుజువయ్యేపక్షంలో దానికి కారకులైన వారిపై కఠిన చర్యలు గైకొనగలమని ఈ సందర్భంలో దీనికి సంబంధించిన నిబంధనలను కఠినతరం చేయగలమని అన్నారు.

ఇండ్ల కేటాయింపులకు సంబంధించి నేటిఉదయం గైకొన్న నిర్ణయాలు మల్లేపల్లి ప్రాంతానికి మాత్రమే పరిమితమయి ఉంటాయని మిగిలిన ప్రాంతాల విషయంలోకూడా ఈనెల 8వ తేదీన జరుగనున్న బోర్డు సమావేశంలో నిర్ణయాలను గైకొనగలమని శ్రీ రెడ్డి అన్నారు.

శ్రీ సంజీవయ్య తెలంగాణా పర్యటన

హైదరాబాదు మే 2

భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య ఈ నెల 10వ తేదీన నగరానికి వస్తున్నారు.

ఇక్కడ తెలంగాణాజిల్లాలోని ఖమ్మంలోను 10 దినాలు పర్యటిస్తారని తెలుస్తుంది ప్రజలు కాంగ్రెసు సంస్థను పటిష్టం చేయాలనీ రక్షణ కృషికి వారు సమగ్రసహకారం చేయాలనీ యీ పర్యటనలో అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు ప్రజలకు ఉద్బోధిస్తారు.

నల్గొండ జిల్లాలో సివిల్ యన్.సి.సి.హోంగార్డ దళాల రిక్రూట్ మెంటు

నల్గొండ, మే 2 (ఎ యస్ యస్)

జాతీయ వలంటరీ రైఫిల్స్ యన్. సి. సి. హోరక్షణ హోంగార్డుదళాలు వలంటరీ లేబర్ దళాల సభ్యులలో వలంటరుగా చేరేవారి పేర్ల నమోదును వెంటనే ప్రారంభించాల్సిందిగా, అన్ని బ్లాకుల డిప్యూటీ కమిటీల అధ్యక్షులకు నల్గొండ జిల్లా కలెక్టరు శ్రీ అల్లాయారీ ఖాన్ ఆదేశాలను పంపారు.

పై సర్వీసులలో చేరగోరు అభ్యర్థులు వారి సమీపంలో ఉన్న బ్లాకు కార్యాలయం వద్ద అధికార్లను కలుసుకోవాలి.

బలవంతంగా మైనారిటీల మతాంతరీకరణపై పాకిస్తాన్‌కు ఢిల్లీలేఖ

రాజ్యసభలో శ్రీ దినేశ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 2 (పి. టి ఐ)

ఇస్లాం మతంలోకి బలవంతంగా అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన ప్రజల మతాంతరీకరణ జరగకుండా చర్యలు గైకొనాలని కోరుతూ పాకిస్తాన్‌కు ఇండియాలేఖ వ్రాసినదని నిన్న రాజ్యసభలో విదేశ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ దినేశ్ సింగ్ ప్రకటించారు

బలవంతంగా మతాంతరీకరణలు జరిగినట్టువార్తలుఅందినవని శ్రీ బి.డి.ఖోబరగాడె ప్రశ్న సమాధానంగా ఉపమంత్రి తెలియచేసారు. ఈ లేఖకు పాకిస్తాన్ ప్రభుత్వం నుండి జవాబు రాలేదని శ్రీ దినేశ్ సింగ్ చెప్పారు

తమ స్త్రీలను బలవంతంగా ఇస్లాంలోకి మార్చడంవల్ల నిరవధిక తెలివే మిత్తం షెడ్యూల్డు కులాలకు చెందిన రెండువందల మంది హిందువులు గత మార్చి నెలలో పెషావర్‌లో సమావేశాలజరిపిన సంగతిపత్రికలద్వారా ప్రభుత్వానికి తెలిసిందని ఆయన పేర్కొన్నారు.

ఈ విషయంలో దర్యాప్తు జరిపి అట్టి మతాంతరులను వారివారి కుటుంబాలకు తిరిగి పంపవలసిందని ఆసమావేశం ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్‌కు విజ్ఞప్తి చేసింది.

పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాక వర్గాల ధన, ప్రాణ రక్షణకు ప్రభుత్వం చర్యలు గైకొన్నదా అని ప్రశ్నించగా ఇది పాకిస్తాన్‌కు సంబంధించిన విషయమనీ, ఈ విషయాలను పాక్ ప్రభుత్వం దృష్టికి కొనిపోవడం జరిగిందని శ్రీ దినేశ్ సింగ్ జవాబు చెప్పారు.

తెలుగు సినిమాతారలు సమర్పించే అద్భుతమైన వినోద ప్రదర్శన

విజయవాడలో 16-5-63 తేదీన

హైదరాబాదులో 17-5-63 తేదీన

కర్నూలులో 18-5-63 తేదీన

అరుదుగా లభించే ఈ అవకాశాన్ని జారవిడువకండి

నాగేశ్వరరావు
ఎన్. టి. రామారావు
రేలంగి
